దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397137951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 133 | ది. 25-7-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 133 | Date : 25-7-2025 | Friday | Pages : 8 | Rs.1/- |

## రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం

- మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు
- రోడ్ల స్థితిగతులు-తీసుకోవాల్సిన చర్యలపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
- వాహనాల రద్దీ తెలిసేలా ప్రతీ 50 కి.మీ.కు సీసీ కెమేరా ఏర్పాటు
- రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, జూలై 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు..** 'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు..** 12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ(సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## ఈ సర్వే దేశానికే ఆదర్శం: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,జూలై 24 (వార్తాప్రభ) :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వే సక్సెస్ అయ్యిందని.. ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలోని ఇందిరా భవన్?లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు గురువారం (జూలై 24) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎంపీలు, తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. కుల గణన సర్వే ద్వారా తెలంగాణ ఎక్స్ రే తేలిందని.. ఇక ఎవరెంతో వారికంత దక్కాలని అన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ఎవరి వాటాలు వారికి దక్కాలని.. ఇందుకు దేశమంతా డేటా బేస్ సర్వే జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ వర్గానికి అన్యాయం జరగొద్దన్నదే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. తెలంగాణ సామాజిక న్యాయం దిశగా వెళ్తోందన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చితే రిజర్వేషన్ 60 శాతం దాటిందని తెలిపారు. ఇంగ్లీష్ విద్య ఇప్పుడు దేశానికి చాలా అవసరమని.. ఆంగ్ల విద్యతో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

## ఈ నెల 26 నుంచి సింగపూర్ లో సీఎం చంద్రబాబు పర్యటన

**అమరావతి, జూలై 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు.

## భారీ వర్షాలు

- ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలి : సీఎం రేవంత్ ఆదేశం



**న్యూఢిల్లీ ,జూలై 24 (వార్తాప్రభ) :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం అక్కడి నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు."లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలనీ, నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ,ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

## స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లకు మంత్రి పదవులు

## ప్రక్షాళన దిశగా చంద్రబాబు!



**అమరావతి, జూలై 24 (వార్తాప్రభ) :** ఏపీలో రాజకీయ సంచలనం రేగనుందా..? చంద్రబాబు క్యాబినెట్ ను విస్తరించనున్నారా..? 8 మంది మంత్రులను మార్చనున్నారా..? స్పీకర్ తో పాటు డిప్యూటీ స్పీకర్ మార్పు ఉంటుందా..? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఇటీవల కాలంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనేది బలమైన చర్చగా కొనసాగుతోంది. క్యాబినెట్లో చాలామంది మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పలుమార్లు చంద్రబాబు హెచ్చరికలు కూడా జారీ చేశారు. మారండి లేకపోతే మార్చేస్తానంటూ హెచ్చరించారు. అయినా సరే వారి పనితీరులో మార్పు రాకపోవడంతో ఇప్పుడు మార్పుకు సిద్ధపడుతున్నారని మీడియా కథనాలు వస్తున్నాయి. ముఖ్యంగా జూనియర్లతో క్యాబినెట్ ఏర్పాటు ప్రయోగం విఫలమయింది అన్న భావన సీఎం చంద్రబాబు లో ఉన్నట్లు తెలుస్తోంది.

**కొత్తగా గెలిచిన వారికి ఛాన్స్..** శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు అవకాశం ఇచ్చారు చంద్రబాబు. కేవలం లోకేష్ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా జూనియర్లకు ఛాన్స్ ఇచ్చారన్నది విశ్లేషకుల అభిప్రాయం. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు దాదాపు 15 మంది సీనియర్లు మంత్రి పదవులకు ఎదురు చూశారు. కానీ వారిని కాదని ఆయా జిల్లాల్లో ఉన్న జూనియర్లకు అవకాశం వచ్చింది. కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, పరిటాల సునీత, జెసి ఫ్యామిలీ నుంచి.. ఇలా చాలామంది నేతలు పదవులు ఆశించారు. కానీ దక్కలేదు.

**తెరపైకి సీనియర్ల ఫార్ములా..** అయితే జూనియర్ ఫార్ములా దెబ్బతినడంతో ఇప్పుడు సీనియర్లను తెరపైకి తేనున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో ఇద్దరు మంత్రుల ఉద్వాసన తప్పదని తెలుస్తోంది. గోదావరి జిల్లాల నుంచి మరో ఇద్దరిని తప్పిస్తారని సమాచారం. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి ఓ నలుగురిని తప్పిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. అంటే ఎనిమిది మంది మంత్రుల ఉద్వాసన తప్పదని తేలింది. ఇప్పటికే ఒక మంత్రి పదవి క్యాబినెట్లో ఖాళీగా ఉంది. అంటే మొత్తం తొమ్మిది మంత్రి పదవులకు గాను.. ఒకటి జనసేనతో పాటు మరొకటి బిజెపికి కేటాయించే అవకాశం ఉంది. అంటే ఏడు మంత్రి పదవులను టిడిపి సీనియర్లకు దక్కే ఛాన్స్ కనిపిస్తోంది.

"అది 'Engineering' అయినా, 'B.Sc. Degree' అయినా, మా అబ్బాయికి కావలసింది 'Campus Drive'లో 'ఉద్యోగం'"
ఇదే ప్రతి తల్లి , తండ్రి కోరిక, ఆకాంక్ష...
ఇంజనీరింగ్ కంటే ఒక సంవత్సరం ముందుగానే, అంటే 3 సంవత్సరాలకే...
5వ సెమిస్టర్‌లో ఉండగానే, 6వ సెమిస్టర్ రాకుండానే ఉద్యోగాలు అందిస్తున్న సంస్థ...
ఒక్క విద్యాసంవత్సరం (2024-25)లోనే అత్యధిక 37 MNC కంపెనీలచేత Campus Drives నిర్వహించిన సంస్థ...
ఈ విద్యాసం॥లో ఇప్పటివరకు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యధికంగా 92% విద్యార్థులకు
15120+ PLACEMENTS సాధించిన సంస్థ...
ADITYA ENLIGHTENS THE NESCIENCE
ఆదిత్య డిగ్రీ కాలేజి
OUR BEST PACKAGES & PLACEMENTS

| | | | | | |
|---|---|---|---|---|---|
| TCS | - 1954 | EY (Ernst & Young) | Rs. 13.50 Lakhs | BHANZU | Rs. 7.00 Lakhs |
| WIPRO | - 1689 | IMPERIAL | Rs. 12.50 Lakhs | FRACTAL | Rs. 6.50 Lakhs |
| INFOSYS IT | - 586 | INTELLIPAAT | Rs. 09.00 Lakhs | TEACHNOOK | Rs. 6.00 Lakhs |
| LTIMINDTREE | - 215 | ACMEGRADE | Rs. 08.50 Lakhs | ZOLOSTAYS | Rs. 6.00 Lakhs |
| DELOITTE | - 170 | MYCAPTAIN | Rs. 08.30 Lakhs | EDUHOLIC | Rs. 5.50 Lakhs |
| ACCENTURE | - 147 | EDU-VERSITY | Rs. 8.00 Lakhs | MILEKAL | Rs. 5.10 Lakhs |

ఉద్యోగాలు సాధించిన ప్రతి విద్యార్థి వివరములు కాలేజి వెబ్‌సైట్ (www.aditya.ac.in/degree) లో పూర్తిగా ఇవ్వబడ్డాయి.
New Courses @ ADITYA
B.Sc. ✦ COMPUTER SCIENCE ✦ DATA SCIENCE ✦ ARTIFICIAL INTELLIGENCE ✦ ANIMATION ✦ FISHERIES ✦ B.COM (C.A.)
BCA ✦ GENERAL ✦ DATA SCIENCE
BBA ✦ GENERAL ✦ BUSINESS ANALYTICS ✦ DIGITAL MARKETING
డిగ్రీ మొదటి సం॥లో జాయినైన విద్యార్థులకు ఆన్‌లైన్ CRT క్లాసులు (అర్థమెటిక్ & రీజనింగ్) మరియు Pearson MePro ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ క్లాసులు ప్రారంభమైనవి.
మొదటి సంవత్సరం, మొదటిరోజు నుండి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం 'ఆదిత్య' ప్రత్యేకత
'ఆదిత్య' డిగ్రీ అంటేనే కార్పొరేట్ ఉద్యోగాలు అంటేనే లక్షల జీతాలు
కాకినాడ లో బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.
బస్సు సదుపాయం కలదు.
ADITYA DEGREE COLLEGES
KAKINADA: Co-Ed. 79970 86667 | WOMEN'S 70369 66663 | ASCS 94404 42223 | ASMS 99891 76661
RAJAMAHENDRAVARAM: Co-Ed. 90003 76664 | WOMEN'S 99639 76665 | B-SCHOOL 73966 62337 | ANIMATION 79978 16664
AMALAPURAM: Co-Ed. 79972 76665
TUNI: Co-Ed. 79976 76665

## నోవా ఎయిర్' తో శ్రీసిటీ ఒప్పందం

- పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు
- అత్యుత్తమ మౌలిక వసతుల కల్పనలో మరో ముందడుగు



**తిరుపతి,జూలై 24 (వార్తాప్రభ) :** పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.శ్రీసిటీని పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండి అండ్ సీఈవో గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామిక పార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

## బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,జూలై 24 (వార్తాప్రభ) :** క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీ హాస్టల్ విద్యార్థులకు శాప్ తరపున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయమందిస్తామన్నారు. అంతకుముందు మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పుకు అనుగుణంగా రైల్వే లైన్ సర్వే పూర్తి చేయాలి



**అమలాపురం,జూలై 24 (వార్తాప్రభ) :** కోటిపల్లిబి నరసాపురం రైల్వే లైన్ జాయింట్ సర్వే ప్రక్రియను ఇటీవల కోర్టు వెలువరించిన తీర్పు కనుగుణంగా త్వరితగతిన పూర్తిచే యాలని జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ రెవెన్యూ రైల్వే అధికారులను ఆదే శించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి జాయింట్ సర్వే పురోగతి, భూసేకరణ ప్రక్రియలో అడ్డం కులు పరిష్కార స్థితిగతులు నష్టపరిహారాల చెల్లింపు ఇత్యాది అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పాత ,కొత్త ,అలైన్మెంట్ లు ప్రకారం సర్వే ప్రక్రియను త్రిక అతను పూర్తి చేయాలని ఆదేశించారు.పలుచోట్ల భూసేకరణలో ఉన్నఇబ్బం దులను అధిగమించి భూ సేకరణను పూర్తి చేయాల న్నారు. మార్కెట్ విలువల ప్రకారం భూ నష్టపరి హారాలు చెల్లింపు, అలైన్మెంట్లో బహు స్వల్పంగా ఉన్న నిర్మాణాలకు నష్టపరి హారాలు,చెట్లకు నష్టప రిహారాలను లెక్కించి అందించే ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు నిశాంతి, ఆర్డీవోలు కె.మాధవి, పి. శ్రీకర్, రైల్వే శాఖ గుంటూరు ఉప ముఖ్య ఇంజనీర్ శ్రీధర్, జూనియర్ ఇంజనీర్ పి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 30న 'చౌదరి అమ్మాయి' షూటింగ్ ప్రారంభం



**విజయవాడ/జి.కొండూరు,జూలై 24 (వార్తాప్రభ) :** ఈనెల 30న సరికొత్త కథతో 'చౌదరి గారి అమ్మాయి' సినిమా షూటింగ్ ను ప్రారంభించబోతున్నామని ఎడ్కాన్ ఫ్లస్ నిర్వహణలో దర్శకుడు సిద్ధు వర్మ కాకాని తెలిపారు.విజయవాడలోని సినిమా కార్యాలయం లో గురు వారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. విజయవాడకు చెందిన కందీస వినయ్ కుమార్ (వినయ్ తేజ్), మంగళగిరికి చెందిన రిషిత తొలిపరిచయంగా నటిస్తున్నారన్నారు. గతంలో పలు షార్ట్ఫిలిమ్స్లో నటించిన అనుభవం కథానాయకుడు, కథానాయికకు ఉన్నాయన్నారు.తొలిరోజు ముహూర్తపు షాట్ అనం తరం మిగతా పార్టు షూటింగ్ను ప్రారంభిస్తామన్నారు.ఆగస్టు 3 నుంచి తొలిషెడ్యూల్ 15 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర క్యారెక్టర్ ఆర్టిస్టుల ఎంపిక జరిగిందన్నారు. సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ సినిమా నిర్మాణానికి పూనుకుంటున్నామన్నారు.ఇప్పటికే సినిమా షూట్ చేసే లొకేషన్ల ఎంపికలు జరిగాయన్నారు. నేటి సమాజంలో మనుషుల మధ్య కొనసాగుతున్న అంతరాలు, ఏది మంచి, ఏది చెడు అనే విషయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందుకే సందేశాత్మక చిత్రంగా కుటుంబ సభ్యులం తా హాయిగా కూర్చుని వీక్షించేలా మంచి కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామన్నారు.

**కథానాయకుడిగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది:వినయ్ తేజ్**

కథానాయకుడు వినయ్ తేజ్ మాట్లాడుతూ దర్శకుడు సిద్ధు వర్మ కాకాని మంచి వ్యక్తులనీ, వారి సారథ్యంలో నిర్మించే సినిమాకు తనను కథానాయకుడిగా ఎంపిక చేసుకోవటం ఎంతో సంతోషదాయకమ న్నారు.మంచి ఫెర్ఫార్మెన్స్ ఇవ్వటం ద్వారా మంచి సినిమా రావటానికి తనవంతుగా శక్తివంచన లేకుండా కృషిచేస్తాన న్నారు.

**షార్ట్ ఫిలిమ్స్లో నటించిన అనుభవం ఉంది: కథానాయిక రిషిత**

కథానాయిక రిషిత మాట్లాడుతూ గతంలో షార్ట్ ఫిలిమ్స్లో నటించిన అనుభవం ఉందని ఖచ్చితంగా ఈ సినిమాలో కథానాయిక పాత్రలో జీవించేలా నటిస్తానని హామీఇచ్చారు. ఆదిత్య ఆత్రేయ, కృష్ణతేజ తదితరులు సినిమా షూటింగ్ సన్నివేశాల గురించి చర్చించారు.బిగ్ బ్యాంగ్ శ్రీనివాస్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. సీనియర్ సినిమా క్యారెక్టర్ ఆర్టిస్టులు వీరంకి వెంకటనరసింహారావు,పోలుదాసు రంగనాయకు లుతో పాటుగా మరికొంతమంది వివిధ పాత్రల్లో ఈ సినిమాలో నటిస్తున్నారు.

## ఘనంగా కాటన్,జాషువా కి నివాళులు




**కృత్తివెన్ను,జూలై 24 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సర్ ఆర్థర్ కాటన్ గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గోదావరి జలాలను పొలాలకు తరలించి గోదావరి డెల్టా ప్రాంత ప్రజల గుండెల్లో అపర భగీరథుడు గా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్ గొప్ప మహనీయుడిని, ఆంధ్ర ప్రదేశ్ ను అన్నపూర్ణ గా మార్చిన ఘనత ఆయనకే చెందుతుందని , ప్రజలు,రైతులు ఆయనను దేవునిగా కోలుస్తారని అన్నారు.అలాగే నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన రచనలు పేదరికం,అంటరానితనం పై పోరు సాగించిన ఈయన రచనలు సమాజం లో మార్పును తీసుకు వచ్చాయని,ఈయన రచన 'గబ్బిలం ' సమాజంలో అణగారిన బడుగు వర్గాల జీవితాల్లో వెలుగు రేఖలు నింపిందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, రాజ్యలక్ష్మి, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కాటమ రాజు దేవస్థాన అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోండి

● సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేసిన దేవస్థాన కమిటీ నాయకులు





**మార్కాపురం,జూలై 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని యాదవులందరికీ ఆరాధ్య దైవంగా కొలవబడుతున్నటువంటి శ్రీ కాటమరాజు దేవస్థాన అభివృద్ధి గురించి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్, ఆలయం ముఖ్య బాధ్యులు పిఎల్పి యాదవ్ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గతంలో ఏప్రియల్ 24 న సబ్ కలెక్టర్ మార్కా పురం వారికి కాటంరాజు ఆలయ భూముల పరిధిని డ్రోన్ సర్వే ద్వారా నిర్ణయించాలని దేవస్థానం కమిటీ కోరి ఉంది. అంతేకాకుండా త్వరలో పూర్తికానున్న వెలుగొండ ప్రాజెక్టు కారణంగా మార్కాపురం వైపు నుంచి కాటమరాజు దేవస్థానానికి వెళ్లే దారి ఆపివేయబడుతున్నటువంటి పరిస్థితుల్లో ప్రతి గురు, ఆదివారాల్లో వందల సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లి మొక్కలు తీర్చుకుంటునటువంటి భక్తులకు భవిష్యత్తులో తీవ్రమైనటువంటి అసౌకర్యం కలుగుతుందని కేవలం కంభం, మాగుటూరు దారిలో మాత్రమే వెళ్లే పరిస్థితి ఉందని అది పుల్లలచెరువు,గుంటూరు , విజయవాడ, ఒంగోలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అనేక ఇబ్బందులు ఉంటుందని కమిటీ ఏ.ఓ.కు తెలియ చేశారు.మార్కాపురం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం జూన్ నెల 5వ తేదీన మార్కాపురం డివిజనల్ ఫారెస్ట్ అధికారి కి కూడా రెవిన్యూ ఫారెస్ట్ అధికారులు కలిసి డ్రోన్ సర్వేలో పాల్గొని ఆలయ పరిసరాలను నిర్దేశించి హద్దురాలను వేయించవలసిం దిగా మనవి చేసినట్లు వారు మీడియా కి తెలిపారు. కానీ సుమారు మూడు నెలలు కాలం గడిచినప్పటికీ డ్రోన్ సర్వే కార్యక్రమము రూపకల్పన చేయకపోవడంతో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ.ను త్వరలో సర్వేలు నిర్వహించవలసిందిగా కోరినట్టు వారు తెలిపారు. కాటమరాజు తిరుణాల జరుగక ముందే మనం వినతి పత్రం అందజేశామని అప్పటినుంచి సబ్ కలెక్టర్ ఎంతో చొరవ చూపి తిరుణాల నిర్వహణలో గాని ఏర్పాటలో గాని అన్ని శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసి నిర్విఘ్నంగా తిరుణాలను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.. కానీ ఫారెస్ట్ అధికారుల యొక్క అనేకమైనటువంటి ఆక్షేపణల కారణంగా విధివిధానాల వల్ల ఆలయం పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం చేయాల్సినటువంటి వసతులను ఏర్పాటు చేయలేకపోతున్నామని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు తెలియజేయడం జరిగింది. ఏవో సూచనల ప్రకారం ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు, ఆలయ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, ఆలయ కమిటీ సభ్యుడు నాయుడుపల్లె బోరిగోర్ల గాలయ్య యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, తోకల ఎల్లయ్య యాదవ్ మరికొందరు కమిటీ సభ్యులు పెద్దారవీడు మండల తాసిల్దార్ శైలేంద్ర కుమార్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆలయ కమిటీ పరిసరాల యొక్క సర్వేను డ్రోన్ ద్వారా జరిపించమని, మిగతా అన్ని విషయాలను పరిశీలించమని తమకు ఆదేశాలు అందేయని, వెంటనే తగు చర్యల కోసం తమ సర్వేలకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి వీలునంత త్వరగా సర్వేలు నిర్వహించడంతోపాటు ఆలయానికి పెద్దారవీడు మండలం ద్వారా వెళ్లే దారుల గురించి కూడా విచారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## కాకినాడలో స్పా సెంటర్లలో తనిఖీలు




**కాకినాడ,జూలై 24 (వార్తాప్రభ) :** జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలతో కాకినాడ నగరంలో సెలూన్లు,స్పా కేంద్రాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ మనీష్ దేవరాజ్ ఆధ్వర్యంలో కాకినాడ 1-టౌన్, 2- టౌన్, 3-టౌన్,పోర్టు పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని సెలూన్,స్పా కేంద్రాలపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు.సెలూన్, స్పా కేంద్రాలలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెట్టే విధంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

## గంజాయిని నిర్మూలిద్దాం యువతను కాపాడుకుందాం



**తిరువూరు,జూలై 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు బైపాస్ రోడ్డు వినాయకుడి గుడి వద్ద నుండి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు యువకులను మేలుకొలుపుతూ గంజాయి వద్దు యువత భవిష్యత్తు ముద్దు నినాదంతో నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు భారీగా తరలిరాగా పట్టణంలో భారీ ర్యాలీ దారి పొడవునా గంజాయి వద్దు యువత భవిష్యత్తు ముద్దు యువత ఈ దేశానికి వెన్నుముక రాబోయే దశాబ్దాల కాలంలో దేశ భవిష్యత్తును ముందుకు నడిపే యువత యువకులు దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిస్తూ ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు ర్యాలీ నిర్వహించారు నాలుగు మండలా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు కాలేజీలో అధ్యాపకులు పాల్గొన్నారు

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి- డాక్టర్ సలహాలు పాటించండి



**తిరువూరు,జూలై 24 (వార్తాప్రభ) :** తిరువూరు వార్తా ప్రభ ప్రతినిధి గత రెండు రోజులుగా కురుస్తున్న తేలకపాటి వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీజనల్గా వచ్చే వ్యాధులు ప్రబలకుండా మనము నివసించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలి ప్రతిరోజు ఉదయం కుటుంబంలో ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన మంచినీటిని త్రాగాలి భోజన పదార్థాలు తప్పనిసరిగా వేడివేడిగా తీసుకోవాలి దగ్గు జలుబు జ్వరాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా డాక్టర్ గారిని సంప్రదించి ఆయన ఇచ్చిన సూచనలు పాటించాలి చిన్నపిల్లలను వృద్ధులను ఆరుబయట తిరగనియ్యవద్దు దోమల కుట్టి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది గనుక తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు ఎండి జనరల్ ఫిజీషియన్ తిరువూరు

## చిన్నారి డియో గ్లాడీస్ కు ఆశీస్సులు అందించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :** వైసీపీ వీరాభిమాని సునీల్ కుమార్తె డియో గ్లాడీస్ జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో వైసీపీ పెద్దలు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు. జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటామని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కులం చూడం మతం చూడం రాజకీయం అసలే చూడం అని నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ముందుంటామన్నారు. ఆగస్టు మొదటి పక్షంలో మండల స్థాయి సమావేశం వేయనున్నామని గ్రామాల వారీగా ఉన్న సమస్యలు తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన సమిష్టిగా పరిష్కరిస్తామన్నారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, విస్సన్నపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, మండల ప్రజా పరిషత్ కోప్షన్ నెంబర్ దస్తగిరి యూత్ నాయకులు ఆలీ మంగయ్య కోట శ్రీను ఏ హరి రామవరపు దుర్గ,పెండెం విక్రం వెంగళ బ్రదర్స్ తదితరులు చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామికి పంచామృత అభిషేకం





**హనుమాన్ జంక్షన్,జూలై 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా బాపులపాడు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చక స్వామి శ్రీ బాదంపూడి శ్రీ రామకృష్ణ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో స్వామివారికి పంచామృత అభిషేకం, తదనంతరం పుష్పార్చిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం 9 సార్లు మణిద్వీప వర్ణన పారాయణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా స్వామి వారి జన్మ నక్షత్రం రోజున స్వామివారికి పంచామృత అభిషేకం అనంతరం పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మే నెలలో హనుమాన్ చాలీసా పారాయణం, జూన్ నెలలో సుందరకాండ పారాయణం నిర్వహించామని గత రాత్రి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామికి పరమశివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భముగా పంచామృత అభిషేకం అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించామని గ్రామంలో రాష్ట్రంలో పాడిపంటలు అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సుకన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు సామవేదం శ్రీనివాస శర్మ, సామవేదం అరుణ్ ఆలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షురాలు పొట్లూరి నాగమల్లేశ్వరి, కమిటీ కార్యవర్గ సభ్యురాలు కొల్లిపర రత్న మాణిక్యం, లింగం జ్యోతి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా నాయకులు ధనియాల అప్పారావు, రామకృష్ణ, పరుచూరి వెంకటసుబ్బమ్మ, పరుచూరి రాజేశ్వరి, సజ్జా రంగవద్దని, దొడ్డపనేని భారతి లక్ష్మి, లింగినేని జయలక్ష్మి, లింగం దుర్గ, మున్నంగి శివకుమారి, పరుచూరి రామకృష్ణ, కొల్లిపర శ్రీనివాస్, పొట్లూరి సీతారాం ప్రసాద్, కొత్తపల్లి రాజేశ్వరరావు, కొల్లి శంకర్రావు, కామినేని తేజ కృష్ణ కుమార్, కామినేని శ్రీలక్ష్మి, కొల్లి శివలీల తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ రామకృష్ణ



**విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ విద్యాసంస్థలందు విద్యార్థిని విద్యార్థులకు సైబర్ అవేర్నెస్ యాంటీ ర్యాగింగ్ ట్రాఫిక్ రూల్స్ తదితరాలు గురించి ఎస్ఐ రామకృష్ణ అవగాహన కల్పించారు. డ్రగ్ వినియోగించడం వలన జరుగుతున్న నష్టాన్ని కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ పూర్ణచంద్ర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలకు రక్షణ కల్పించాలి

**కలెక్టరును కలిసిన ఐక్యవేదిక నాయకులు**



**కాకినాడ,జూలై 24 (వార్తాప్రభ) :** వ్యభిచార కూపంలోకి దింపిన యువతికి రక్షణ కల్పించాలని బాధితురాలతో ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలిని ఐక్యవేదిక నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పెద్దాపురం పోలీసు ఈ విషయాన్ని పక్కదారి పట్టిస్తు న్నారని తక్షణం సిట్ ఏర్పాటు చేసి దానిలో ఇతర శాఖల నుండి సభ్యులను నియమించి విచారణ జరిపించాలని కలెక్టర్ను కోరారు. భార తీని ఎందుకు ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని అడగగా ఆ ప్రయత్న ంలోనే ఉన్నామంటూ మాట దాటవేశారు. ఐద్వా రాష్ట్ర సహాయ కార్య దర్శి సిహెచ్.రమణి, డిబిఎఫ్ జాతీయ నాయకులు టి చంగల్ రావు మాట్లాడుతూ పోలీసులపై మాకు నమ్మకం లేదని ఇప్పటికే వారు విష యాన్ని పక్కదారి పట్టించారని అందువల్ల చొరవ తీసుకుని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. బాధితురాలికి నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని, బాధితురాలికి సహకరించిన స్నేహితురాలికి ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. జిల్లాలో అనేక వ్యభిచార గృహాలు నడుస్తున్నాయని వాటిపై విచారణ చేసి నిర్మూలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె.నాగజ్యోతి, ఆంధ్ర మాల మహానాడు నాయకులు సిద్ధాంతుల కొండబాబు, జై భీమ్ రావు పార్టీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, మాదిగ మహా సంఘర్షణ సమితి నాయకులు పిల్లి భూలోకం,దళిత గిరిజన జేఏసీ నాయకులు మోకన అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం..

**పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**పెనుగంచిప్రోలు, జూలై 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని కొనకంచి గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను ప్రజల కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కొనకంచి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సామినేని రంగ,మాజీ సర్పంచ్ కాసాని, శ్రీనివాసరరావు,మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత




**గుంటూరు,జూలై 24 (వార్తాప్రభ) :** సమస్త జీవులకు ప్రాణదాతలైన మొక్కలను నాటి వాటిని చెట్లగా మలచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,మనకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి పెద్దవాళ్ళను చేసి జీవితాలలో స్థిర పడేవిధంగా చేసిన అమ్మ పేరు మీదుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్క నాటి వాటిని సంరక్షణ బాధ్యత చేయాలని,అంతే కాకుండా నేటి కాలంలో వివిధ రకాల పరిశ్రమల వలన, మోటారు వాహనాల వలన ఎక్కువగా కాలుష్యం ఏర్పడి వాతావరణం లో పెను మార్పులు వచ్చి ప్రజల జీవన విధానానికి ఆటంకం కలిగిస్తుందని, ఇలా కాకుండా సమస్త ప్రజానీకం ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నూమన్ ప్రసాద్ దాస్ (మేరా యువ భారత్ స్టేట్ డైరెక్టర్) గారు పేర్కొన్నారు. ఈరోజు మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు తెలియచేశారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమం లో మేరా యువ భారత్ విభాగ అకౌంట్స్ %ఒ% ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ పృథ్వి గారు, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్,యన్ యస్ యస్ వాలెంటర్స్ పాల్గొన్నారు.

## వర్షపు నీటి తో రాకపోకలకు తీవ్ర అంతరాయం

**-ఎమ్మెల్యే ఆదేశాలు తో జేసీపీ తో నీరు తొలగింపు**



**పెనుగంచిప్రోలు, జూలై 24 (వార్తాప్రభ) :** మక్కపేట నుంచి పెనుగంచిప్రోలు వచ్చు రహదారి మధ్యలో రైల్వే అండర్ ప్రాస్ వద్ద వర్షపు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ చొరవ తో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో వర్షపు నీరును జెసిబి సహాయంతో గురువారం తొలగిం చారు.శ్రావణమాసం ప్రారంభం కానున్నడంతో పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయముకు భక్తులు పెద్ద ఎత్తున తల్లి రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయ చర్యలు చేపట్టినట్లు చింతల సీతారామయ్య తెలిపారు...

# సెల్యూట్ అమరుడా(రమేష్)!!

- జననం, మరణం అంతా ప్రజాసేవలోనే
- కంటనీరు కారుస్తూ నేత్రదానంకు ముందుకు
- తీవ్ర శోకంలోనూ హృదయం చలించే పుణ్యకార్యం
- సదాశయ ఫౌండేషన్ సర్వదా సమాజ సేవలో
- ఫౌండేషన్ ప్రతినిధి కేఎస్ వాసు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)**సెల్యూట్ అమరుడా(రమేష్) అని తోటి ఉద్యోగులు కంటతడి పెడుతూ నినాదాలు చేసిన సంఘటన పలువురిని కన్నీరు కార్చేలా బాధను వ్యక్తం చేసే విధంగా ఏడిపించినది. వివరాల్లోనికి వెళితే.... ఫైవ్ ఇంక్లైన్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో కాంట్రాక్టు ప్రాతిపదికన సపోర్టింగ్ స్టాఫ్ గా విధులు నిర్వహించే కాకతీయ నగర్ ప్రాంతానికి చెందిన కొత్తపల్లి రమేష్ (44) గురువారం ఉదయం హఠాన్మరణం పొందారు. విషయం తెలుసుకున్న ఎంతోమంది ఆందోళన చెందారు. తన శరీర అవయవాలు వృధా కాకూడదు అని నేత్రదానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. నేత్రదానం అనంతరం సదాశయా ఫౌండేషన్ ప్రచార ప్రతినిధి కేఎస్ వాసు మాట్లాడుతూ..... మృతులు రమేష్ జననం, మరణం అంతా ప్రజాసేవలోనే సమాప్తం అవడం అత్యంత ప్రత్యేకము అని అన్నారు. కంటనీరు కారుస్తూ నేత్రదానంకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంసా పత్రం అందించారు. తీవ్ర శోకంలోనూ హృదయం చలించే పుణ్యకార్యం పట్ల సంఘటనలో ఉన్నవారు వివిధ రకాలుగా ప్రశంసలు కురిపించారు. సదాశయ ఫౌండేషన్ సభ్యులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, రామకృష్ణారెడ్డి, రమేష్, చంద్రమౌళి, భీష్మాచారి, మల్లికార్జున్, రాజేందర్, ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# గుర్ల తిరుమలేశ్ నేతృత్వంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక.

**కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ**



**శేరిలింగంపల్లి,జులై 24 (వార్తాప్రభ)**:బిఆర్ఎస్ పార్ యంగ్ డైనమిక్ లీడర్,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బి.ఆర.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి.తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బి.ఆర్.ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని.రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తిరుమలేస్ అన్నారు.ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి,రాపోలు రాజశేఖర్,మార్తా సైదులు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కిట్లను అందజేసిన ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జూలై 24 (వార్తాప్రభ)** : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్టే స్మైల్ కార్యక్రమం భాగంగా గురువారం శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గ్లోబల్ లీడర్!!

- ఆలోచనతోపాటు గొప్ప మనసున్న మహానేత
- విజనరీ యంగ్ డైనమిక్ లీడర్
- "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా ప్రపంచానికి ఆదర్శం
- ఆటో కార్మికులను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకోవాలి
- బీఆర్ఎస్ రాష్ట నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** కేటీఆర్ గ్లోబల్ లీడర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రశంసించారు. ఈ మేరకు కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ గురువారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ కమ్యూనిటీ హాల్లో 19 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 1,90,000 విలువ గల చెక్కులను తన స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ...... కరోనా బీభత్సం సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మరీ ముఖ్యంగా రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టామని తెలిపారు. నాటి ఐటీ మినిస్టర్ కల్వకుంట్ల తారక రామారావు ఆదర్శంగా ఇప్పటికీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, కేటీఆర్ ఆలోచనతోపాటు గొప్ప మనసున్న మహానేత అని కొనియాడారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో తెలిసిన, గొప్ప తపన కలిగిన విజనరీ యంగ్ డైనమిక్ లీడర్ అని ప్రశంసించారు. హంగు ఆర్భాటాలకు పోకుండా "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం కార్యకర్తలకు, అభిమానులకు అందించి సేవా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయిత శివకుమార్, జాహీద్ పాషా, రాము సిగిరి, తస్లీమ్ భాను, రమణారెడ్డి, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పోలీసు పని చేయాలి!!

- పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి
- శాంతిభద్రతల కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టండి
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, గురువారం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, సిబ్బంది సంక్షేమం వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో, కమీషనర్ నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టమని అధికారులను ఆదేశించారు. అలాగే, సిబ్బంది సంక్షేమానికి సంబంధించి, వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పోలీస్ కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో, డి.సి.పి.లు, ఎ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# గుల్ మెహార్ కాలనీ లో త్వరలో పర్యటించి స్థానిక సమస్యలు పరిష్కరిస్తా

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జులై 24 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మెహార్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా గుల్ మెహార్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, నల్లగండ్ల చౌరస్తా ను విస్తరించాలని, అదేవిధంగా కాలనీల లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చలని,అవసరమున్న చోట యు జి డి పైప్ లైన్లు వేయాలని,విధి దీపాలను ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే గుల్ మెహార్ కాలనీ లో పర్యటిస్తానని,గుల్ మోహార్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను,డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలనే అవసరమున్న చోట రోడ్లను మరియు పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీ లో అవసరమున్న చోట విధి దీపాలను ఏర్పాటు చేస్తామని,విధి దీపాలను సక్రమంగా వెలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సుబ్బారావు,గుల్ మెహార్ కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం,జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ విల్సన్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లెజెండరీ లీడర్, ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్!!

- రాష్ట్రం కోసం అహర్నిశలు పాటుపడే ఉద్యమ నేత
- ప్రజా సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకులు
- కేటీఆర్ జన్మదినం కోట్లాదిమందికి అండగా నిలిచే పండగా
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)**లెజెండరీ లీడర్, ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కొనియాడారు. ఈ మేరకు గురువారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో సేవా కార్యక్రమాలను కోరుకంటి చందర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ..... రాష్ట్రం కోసం అహర్నిశలు పాటుపడే ఉద్యమ నేత, ప్రజా సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకులు కల్వకుంట తారక రామారావు అని ప్రశంసించారు. ఉద్యమ నాయకులైనటువంటి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ, అనాథ ఆశ్రమంలో అన్నదానం, నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పాకెట్ మనీ, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం, వివిధ ఆలయాలలో



ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వివిధ ప్రసిద్ధ ప్రాంతాలలో మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. కేటీఆర్ జన్మదినం కోట్లాదిమందికి అండగా నిలిచే పండగా అని తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, కృష్ణవేణి, అంజలి, కవిత, భాస్కర్, గోపు ఐలయ్య, దేవరాజ్, మారుతి, వాసు, శ్రీనివాస్, ప్రశాంత్, కొమురయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# సిపిఐ జిల్లా మూడవ వ మహాసభలను జయప్రదం చేయండి.

**కోమరి హనుమంతరావు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,అశ్వరావుపేటలో 26,27 వ తేదీన శ్రీ శ్రీ కళ్యాణ వేదిక లో జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సుజాతనగర్ సిపిఐ మండల కార్యదర్శి కోమరి, హనుమంతరావు గురువారం రజబ్ అలీ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూజిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ, నాగేశ్వరరావు జాతీయ కార్యదర్శి డాక్టర్ కె, నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని, సాంబశివరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం, హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె, సాబిర్ పాషా రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు సుజాతనగర్ నుండి ముఖ్య నాయకులు ఈ ప్రాంతం నుండి బయలుదేరి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల,, వెంకటేశ్వరరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి, ధర్మారావు లావుడియా, గోపి రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి, పాపారావు సిపిఐ నాయకులు పొదిల, శ్రీనివాసరావు ముక్కెర,మురళి కసనబోయిన, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తా.

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జులై 24 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీలో చిత్త సేకరణ పనులు నిబంధనల ప్రకారం ప్రతి రోజు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పారిశుధ్య పనులు క్రమబద్ధంగా కొనసాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్ని తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీరీష,ఏఎంఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎ ఈ రషీద్,అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ లలిత్ చౌదరి,రాజీవ్ సింగ్,సిద్ధార్థ రెడ్డి,జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,శేఖర్, సుమన్,తిరుపతి,రాజు, గోవింద్,చందు,ప్రకాశ్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని పూజా, అన్నదాన కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ జూలై 24 (వార్తాప్రభ)** : అమావాస్య పర్వదినం పురస్కరించుకొని సూరారం విశ్వకర్మ కాలనీ లో సంఘం అధ్యక్షులు పోలిగారం కృష్ణమాచారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరి వెంకట శేషా చారి, శ్రీనివాసా చారి హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ... కాలనీలో ప్రతి అమావాస్యకు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని పూజ, అలాగే అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో సంగం ప్రధాన కార్యదర్శి ఎం. కిరణ్ కుమార్ చారి, కమిటీ సభ్యులు దత్తుచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విశాఖ, విజయవాడ మెట్రోలపై కీలక అడుగు

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా ప్రతిపాదనల్లో ఉన్న విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు కదలిక తీసుకువచ్చింది. ఈ రెండు మెట్రోలకు ఆర్థిక సాయం చేసేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు రావడంతో టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో శుక్రవారం వీటికి టెండర్లు ఆహ్వానించనున్నారు. మొత్తం రూ.21,616 కోట్లతో మెట్రో ప్రాజెక్టుకు టెండర్లు ఆహ్వానించనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో పదేళ్ల తర్వాత విశాఖ, విజయవాడ మెట్రోల దిశగా తొలి అడుగు పడినట్లు అయింది. రాష్ట్ర విభజన తర్వాత ఈ రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అనేక సర్వేల తర్వాత ప్రాజెక్టు నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమైంది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 6.22 కిలోమీటర్ల మేర నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సుమారు రూ. 11,498 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టుకు ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ 60 శాతం నిధులు సమకూర్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మిగిలిన 40 శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నాయి. అదేవిధంగా విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి రూ.4,101 కోట్లు కేటాయించాలని నిర్ణయించారు. విశాఖలో మొదటి దశలో మూడు కారిడార్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఇందులో మొదటిది విశాఖ స్టీల్ ప్లాంట్ నుండి కొమ్మాది వరకు 34.40 కి.మీ మేర నిర్మించనున్నారు. ఇందులో 20.16 కిలోమీటర్లు డబుల్ డెక్కర్ తరహాలో ఉంటుంది. అదేవిధంగా గురుద్వార్ జంక్షన్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.08 కి.మీ మేర రెండోది, తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కి.మీ మేర మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ మూడు కారిడార్లలో మొత్తం 42 మెట్రో స్టేషన్లు ఉంటాయి. ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు కోసం ఇప్పటికే భూసేకరణ ప్రారంభమవగా, 99.8 ఎకరాలు అవసరమని గుర్తించారు. ఇక విజయవాడ మెట్రో ప్రాజెక్టు కోసం రూ. 10,118 కోట్లు అవసరమని అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50% నిధులు సమకూర్చనున్నాయి. క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (%జ=ణూ%) నుంచి రూ. 3,497 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విజయవాడ మెట్రోలో రెండు కారిడార్లు ఉంటాయి. రెండు దశల్లో విజయవాడ మెట్రో పూర్తి చేయాలని నిర్ణయించారు.

# విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్ లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ







**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 40 వ డివిజనులో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం గాంధీ బొమ్మ రోడ్ లోని 40వ డివిజన్ వైసిపి కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ 40వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు , క్లస్టర్ ఇంచార్జ్ కేసరి కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు షేక్ ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, 40వ డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, కేవలం మాటలకే కూటమి ప్రభుత్వం పరిమితమైందన్నారు. సుపరిపాలన పేరుతొ ప్రజల వద్దకు వెళ్తున్నారని, ఎం చేసారని ప్రజలలోకి వెళ్తారని కూటమి నేతలను ప్రశ్నించారు. గతంలో వైసిపి హయాంలో ప్రతి గడపకు వెళ్లి ఇచ్చిన హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయ లేదా అని ప్రజలనడిగి తెలుసుకొని రానివాళ్ళకి అక్కడికక్కడే పరిష్కారం చేసామన్నారు. టిడిపి వాళ్ళు మాత్రం జగన్ కి కంటే మీకు ఎక్కువ పథకాలు ఇస్తామని మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వెళ్లారని, సూపర్ సిక్స్ లో పథకాలు డబ్బులతో కలిపి కరపత్రంలో ముద్రించి ఇంటింటికి తిరిగి ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటె మీకు 30 వేలు శాంక్షన్ అయిందని, పెన్షన్ నాలుగు వేలు అయిందని, 18 ఏళ్ళు దాటితే ప్రతి నెల 1500 ఇస్తా అని చెప్పారని, రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణించచ్చు అన్ని చెప్పారని, ఉచిత గ్యాస్ ఇస్తాం అన్ని చెప్పారని మొత్తంగా సంవత్సరానికి ప్రతి ఇంటికి సుమారు రెండున్నర లక్షల రూపాయలు మీకు ఆమోదించబడిందని త్రికరణ శుద్ధితో జూన్ 24 నుంచే మీకు అందించడం జరుగుతుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు చేసిన దొంగ పత్రాలను ఇచ్చి ప్రజలను మోసం చేసారన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో కోవిడ్ లాంటి క్లిష్ట సమయంలో కూడా ఏ పథకం ఆపకుండా అమలు చేశారన్నారు. కుట్రని ప్రభుత్వం అమ్మఒడిని అమలు చేయకుండా ఒక సంవత్సరం ఎగ్గొట్టారన్నారు. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఉచితంగా బస్సులో ప్రయాణించవచనారని కానీ నేడు జిల్లా పరిధిలోనే ఉచితంగ ప్రయాణించవచ్చుంటున్నారని ఈ పథకం అమలుకి అనేక వాయిదాలు వేశారన్నారు. చంద్రబాబు మాటలు. జూన్ 24 అయిపోయి సంవత్సరం అయిందని ఒక్క పెన్షన్ తప్ప కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. తల్లికి వందనం ఎవరికీ వచ్చిందో ఎవరికీ రాలేదో తెలియడం లేదని తల్లికి వందనం అర కొర అమలు చేసారన్నారు. ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన బండ్ల గురించి, మేనిఫెస్టో గురించి మోసపూరిత వాగ్దానాల గురించి వివరించి గుర్తుచేయాలని పథకాలు వచ్చాయా లేదా అన్ని అడగాలన్నారు. సూపరిపాలన పేరుతో కూటమి నేతలు ప్రజలవద్దకు వచ్చినప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను, బాండ్లను చూపించి ప్రశ్నించే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ హోదాలలో పదవులు పొందిన వారు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న లేగ దూడల అందాల పోటీలు ప్రదర్శన

### 31 మంది రైతులకు బహుమతులు అందజేత





**చేజర్ల జూలై 24 (వార్తాప్రభ)** మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామము నందు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కోవూరు నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు కొమ్మి రమేష్ నాయుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం డి.శ్రీనివాసరావు ఉపసంచాలకులు నెల్లూరు డివిజన్ డా.నాగమణి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల కలువాయి డా.గురుజయంతి చింతలాత్మకూరు పశు వైద్యాధికారి డా.కృష్ణ మోహన్ దాచూరు పశు వైద్యాధికారి డా.కృష్ణ ప్రసాద్ చేజర్ల పశువైద్యాధికారి డా.రాజేష్ సిబ్బంది అహ్మద్ బాషా శ్రీకాంత్ మల్లికార్జున వెంకటేష్ పశుసంవర్ధక సహాయకులు తూర్పుకంభంపాడు గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతుల దూడలకు కాల్షియం టానిక్ నట్టల నివారణ మందులు మరియు 31 మంది రైతులకు బహుమతులు అందజేశారు.

# మహిళ కానిస్టేబుల్ పై పెట్రోల్ తో దాడి చేసిన హెూంగార్డు

### హెూంగార్డును అరెస్టు, రిమాండ్ కు తరలింపు.



**మచిలీపట్నం జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో మెయిన్ రోడ్డులో మధ్యాహ్న సమయం లో అందరూ ఎవరి పనులలో వారు బిజీగా ఉన్నారు. రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ కు వెళ్లే దారి లో వాహనాల శబ్దంతో పాటు పలుచగా జనసంచారం ఉంది. అటువంటి సమయంలో ఒక మహిళ కానిస్టేబుల్ పై ఒక వివాహితుడు పెట్రోల్ పోయడం తో పెద్ద ,పెద్ద కేకలతో మహిళ, దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ వైపు కంగారుగా పరుగులు పెడుతూ రక్షణ కోరింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం మహిళ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ పై హెూంగార్డ్ ఉపేంద్ర పెట్రోల్ తో దాడి చేయటం స్థానికంగా సంచలనం కలిగించింది. ఈ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెూం గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర కొన్ని రోజులుగా మహిళ పోలీస్ స్టేషన్లో (దిశ ) విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పరచుకున్నాడు. ఈ పరిచయం కాస్త విడదీయరాని స్నేహానికి దారితీసింది. ఒక మంచి స్నేహితుడుగా మహిళ కానిస్టేబుల్ ని నమ్మించిన హెూంగార్డ్ ఉపేంద్ర మాయమాటలకి మహిళా కానిస్టేబుల్ అతగాడి స్నేహంలో చిక్కుకుంది. హెూంగార్డు కుటిల బుద్ధిని గ్రహించలేకపోయిన ఆమె మోసపోయింది. అందరితో కలివిడిగా ఉండే ఆమె, హెూంగార్డుతో కూడా చనువుగా ఉంది. అయితే మహిళా కానిస్టేబుల్ తో ఉన్న స్నేహం హెూంగార్డ్ భార్య కు తెలిసి అది కాస్త అనుమానంగా మారి భర్తకు దూరం అయ్యింది. ఒంటరిగా ఉంటున్న హెూంగార్డ్ మదిలో కుటిల బుద్ధులు పురుడు పోసుకున్నాయి. సజావుగా సాగిపోతున్న స్నేహంలో వేధింపులు మొదలయ్యాయి. హెూంగార్డ్ తన వక్రబుద్ధిని ప్రదర్శించడం మొదలుపెట్టాడు. మహిళా కానిస్టేబుల్ ను హెూంగార్డ్ ఉపేంద్ర వేధించడం ప్రారంభించాడు. ఒక్కొక్కటిగా తన మదిలో ఉన్న చెడుతనాన్ని స్నేహితురాలు ముందు ప్రదర్శించాడు. అతగాడి ప్రవర్తనతో ఆమె విసిగిపోయింది. చెదురు మదురుగా మొదలైన వేధింపులు తార స్థాయికి చేరుకున్నాయి. కొన్ని రోజుల క్రితం ఆ మహిళా కానిస్టేబుల్ బందోబస్తుకు వెళ్ళగా అక్కడ ఉపేంద్ర తో మొదలైన చిన్నపాటి గొడవ కోడూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అవ్వడానికి దారి తీసాయి. దీనితో ఆ కానిస్టేబుల్ పై కక్ష పెంచుకున్న హెూంగార్డ్ ఆమెను బెదిరించడం మొదలుపెట్టాడు. తనపై ఉన్న కేసును రాజీ చేసుకోవాలని మహిళా కానిస్టేబుల్ ను వేధించటం మొదలుపెట్టాడు. రాజీ పడకపోతే నీ అంతు చూస్తానని బెదిరించాడు. కాగా మహిళ కానిస్టేబుల్ మధ్యాహ్న సమయంలో విధులు నిర్వహించి ఇంటికి వెళ్తూ ఉండగా ఆర్ పేట పోలీస్ స్టేషన్ మున్సిపల్ ఆఫీస్ సమీపంలో దారిలో కాపు కాసి అతగాడు రాజీ పడకపోతే నీ అంతు చూస్తానని , బెదిరించిన హెూంగార్డ్ అన్నంత పని చేశాడు. అటుగా వస్తున్న మహిళా పోలీసు పై పెట్రోల్ తో దాడి చేశాడు. అయితే ఆమె అప్రమత్తమై పెట్రోల్ దాడిని తప్పించుకొని ఆర్ పేట పోలీస్ స్టేషన్ కు పరుగులు తీసింది. పోలీస్ స్టేషన్ కు వెళ్లడం చూసిన హెూంగార్డు ఉన్మాదంతో రగిలిపోయి తనపై పెట్రోల్ పోసుకున్నాడు. ఆ మహిళా పోలీసు ఇచ్చిన ఫిర్యాదుతో ఆర్ పేట పోలీసులు హత్య యత్నంగా కేసు నమోదు చేసి నిందితుడు హెూం గార్డ్ ఉపేంద్రను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా మహిళా కానిస్టేబుల్ పై పెట్రోల్ తో దాడి చేసిన హెూంగార్డ్ పై కేసును బయటకి పొక్కకుండా ఉన్నత అధికారులు జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. మహిళలు తస్మాత్ జాగ్రత్త. స్నేహం రూపం లో ముసుగు వేసిన కొంతమంది ఉన్మాదులు అనేకమంది మహిళలపై అగత్యాలకు పాల్పడుతున్నారు అనడానికి ఈ కేసు ఒక నిదర్శనం.

# వృద్ధురాలికి వినికిడి యంత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని53 వ డివిజన్ కొత్తపేట కు చెందిన నాగోతి సాయి మణి( 72 ) కు వినికిడి యంత్రంని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో తో కలిసి భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉపకరణాలను అందజేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. టీడీపీ నాయకులు దీటి ప్రభుదాస్ నాగోతి సాయి మణి కు వినికిడి యంత్రం అందజేయాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న నాగోతి సాయి మణి కు వినికిడి యంత్రం బహుకరించడంతో ఆవిడ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపింది.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పులి చేరి రమేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్,యలకల అనిల్, తమ్మిన శ్రీను సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

### లభించిన సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం





**విజయవాడ, జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరానికి ప్రతిష్టాత్మకమైన "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" లభించిన గర్వకారణ సందర్భాన్ని పురస్కరించుకుని, పర్యావరణ సేవా సంస్థ "వన్ ఎర్త్ %-% వన్ లైఫ్" తరపున ఒక ప్రత్యేక అభినందన కార్యక్రమం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, ని, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ని గౌరవంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్లు లీలాకుమారి ఏలూరి, అరికపూడి సురేష్, కో-అడ్మిన్లు నాగలక్ష్మి, పాలడుగు సురేష్, మద్దిరాల కామలాకరరావు, వీరవనిత, కృష్ణవేణి, సరిత, హారతి, మాధవీలత లు పాల్గొన్నారు. స్వచ్ఛత విషయంలో విజయవాడను దేశానికి ఆదర్శంగా నిలిపిన అధికారులు మరియు ఉద్యోగుల కృషిని కొనియాడడమే ఈ సన్మానం ద్వారా వన్ ఎర్త్ %-% వన్ లైఫ్ సంస్థ ప్రధాన ఉద్దేశం. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా పునరుద్ఘాటించింది.

# శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వార్ల సన్నిధిలో సామూహిక చండీ హెూమాలు





**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ డివిజనులోమిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా భీమన వారి పేట వద్ద వేంచేసి ఉన్న శ్రీ విజయదుర్గా రామ లింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామివారి దేవాలయంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృతాభిషేకాన్ని, చండీ హెూమం, స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, గురువారం పంచామృత అభిషేకాలతో పాటు అమావాస్యని పురస్కరించుకొని చండీ హెూమం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు , తొలిత మండపారాధన, సామూహిక కలిసస్థాపన, సామూహికంగా చండీ హెూమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వేకువజాము నుండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అభిషేకాల అనంతరం క్యూ మార్గం ద్వారా స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందజేశారు,

# ఎమ్మెల్యే సుజనా చౌదరి ఔదార్యం

### అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సాయం

**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అదే శాలతో సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన శారద ( 55) కు రూ 5000 వేలను సాయం అందించారు. షుగర్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న శారదకు మందుల నిమిత్తం సాయం అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లారు.. సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తో కలిసి రూ 5000 వేలను సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పులి చేరి రమేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్,యలకల అనిల్, తమ్మిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ హిత బోధ



పసిపాపలా నవ్వుతూ
సోయగాలే రువ్వుతూ
జీవించాలి హాయిగా
పదిమందికి స్ఫూర్తిగా
చేయి చేయి కలుపుతూ
చెలిమితోడ బ్రతుకుతూ
దేశాభివృద్ధికిలలోజి
ఉండాలోయ్ సాయపడుతూ
విజ్ఞానమే పంచుతూ
అజ్ఞానమే త్రుంచుతూ
విద్యాదాతలు కావాలి
దేశకీర్తిని పెంచుతూ
వైషమ్యాలు వీడుతూ
సమైక్యతను కోరుతూ
సాగిపోవాలోయ్ భువిని
ఇక గళమెత్తి పాడుతూ

**గద్వాల సోమన్న,**
9966414580

# అతి మొబైల్ ఫోన్ వినియోగం అనర్ధదాయకం- జాఫర్ సాదిక్



**ఇబ్రహీంపట్నం, జూలై 24(వార్తా ప్రభ ప్రతినిధి)**అవసరానికి మించి అతిగా సెల్ ఫోన్లు వినియోగించటం ఆరోగ్యానికి హాని చేస్తాయని డా. జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో గురువారం మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానిక కౌన్సిలర్ అమ్మాజీ మాట్లాడుతూ మన ఇంటి శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటిస్తే ఆరోగ్యం మన సొంతమవుతుందన్నారు. ఆప్తమాడిస్ట్ ఎండి పాషా మాట్లాడుతూ 240 మందికి కంటి పరీక్షలు చేయగా 15 మందికి కంటి శుక్లాలు 11 మందికి రెటీనా సమస్యలు ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి మాక్స్ విజన్ ఆసుపత్రిలో ఉచిత సర్జరీ సదుపాయం ఉందన్నారు .శిబిరాన్ని పర్యవేక్షించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి మాట్లాడుతూ చిరుతిండ్లను తగ్గించి పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తింటూ వ్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శిబిరంలో పాల్గొన్న పరిసరాల ప్రజలు విద్యార్థులకు ఉచితంగా బిపి షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వల్లభనేని నాగ పవన్ కుమార్ ,సాప్లిక్ ఈవెంట్ ఫోటో గ్రాఫి మేనేజర్ సుభాని ,అధ్యాపకులు సంతోష్ జ్యోతి ,ఆలీ ,బేగ వాలంటీర్లు సుదామై సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు వరద నీటి ప్రవాహం పరిశీలన



**ఇబ్రహీంపట్నం, జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** బుడమేరు వరద నీటి ప్రవాహాన్ని స్థానిక తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు గురు వారం పరిశీలించారు. కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమేరు రిటైనింగ్ వాల్ వద్ద వరద నీటిమట్టం ఏ మేరకు ఉందో పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రవాహంతో ఇబ్బంది లేదని, భారీ వర్షాలు పడితే వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున శాంతి నగర్ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా పాలన సాగుతుంది-మంత్రి టీజీ భరత్,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.

**పెనుగంచిప్రోలు, జులై 24( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం, లోని తోటచర్ల గ్రామంలో మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ ఇండస్ట్రీస్, కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ , శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూప్రజల ఆశయాల మేరకు ఏర్పాటుట్కన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు గడిచిన ఈ కొద్ది కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా పాలన సాగుతోంది.



రైతులకు ఉచిత విద్యుత్, పెన్షన్ల పెంపు, మహిళల డ్వాక్రా రుణ మాఫీ,

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంది. ఈ విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని అన్నారు.అలాగే,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సుపరిపాలన సాధ్యమవుతుంది. అందుకే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారి అభిప్రాయాలు తెలుసుకొని మరింత ప్రజా అనుకూల పాలనకు అంకితమవుతాం. తోటచర్ల గ్రామ ప్రజలు చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, తోట చర్ల మాజీ సర్పంచ్ వేముల సైదేశ్వర రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, క్లస్టర్ చుంచు రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుడమేరు వరద మళ్ళీ వస్తుందని వదంతులు

***గత అనుభవం దృష్ట్యా బెంబేలెత్తిన జక్కంపూడి కాలనీ నిశాసితులు***

***వదంతులు నమ్మొద్దని కొత్తపేట పోలీసులు మైకులు ద్వారా ప్రచారం***



**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు లోతట్టు ప్రాంతాల వల్ల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ముక్యంగా బుడమేరు వరదబాబడితులు గతేడాది అనుభవించిన నరకాన్ని ఇక మర్చిపోలేక పోతున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో తమకు ఎదురైన ఇబ్బందులు ఓ పీడ కలల్లా ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. అందుకే గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ రూరల్ ప్రాంత ప్రజలు గజాగజా వణికిపోతున్నారు. అలాంటి తరుణంలో బుధవారం రాత్రి గురువారం రాత్రి జక్కంపూడి కాలనీ వాసులను కొందరు ఆకతాయిల మళ్ళీ బుడమేరు వరద వస్తుందనే ప్రచారంతో హడలెత్తిస్తున్నారు. దాంతో గ్రౌండ్ ఫ్లోర్ నివాసితులు గుండె గుప్పిట పట్టుకొని ఏ క్షణం ఎలాంటి ముప్పు ముంచుకొస్తుందోనని వణికిపోతున్నారు. ఐతే ఇలా వదంతులతో ప్రజలు బెంబేలెత్తుతున్న విషయం గ్రహించిన వెస్ట్ డివిజన్ ఏ సి పి దుర్గారావు కొత్తపేట పోలీసులను అప్రమత్తం చేశారు. దాంతో సి ఐ ఎస్ చిన కొండలరావు తన సిబ్బంది తో గురువారం రాత్రి రెండు పోలీసు వాహనాల్లో కాలనీ మొత్తం తిరిగి బుడమేరు వరదలు కేవలం వదంతులు మాత్రమే అని వరదలు రావడంలేదని పోకిరీలు సృష్టిస్తున్న వదంతులు నమ్మొద్దని స్థానికుల్లో ధైర్యం నింపారు. దాంతో అమ్మయ్య అంటూ స్థానికులు వూపిరి పీర్చుకొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**జగ్గయ్యపేట జులై 24 (వార్త ప్రభ)** మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన వనం మారయ్య ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడలోని ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందారు. ఆసుపత్రి బిల్లుల భారంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం అందేలా తగిన చర్యలు చేపట్టారు.తాతయ్య సిఫార్సు లేఖ ఆధారంగా, మానవతా దృక్పథంతో పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.55,000 ఆర్థికసాయం మంజూరు అయింది. ఈ చెక్కును గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆయన సోదరులు శ్రీరాం సాయిప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరాం సాయిప్రసాద్ మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడే పాలనకు ప్రతీకగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం నడుస్తోంది. ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా తాతయ్య ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అనేక మందికి సహాయాన్ని అందించగలుగుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే అమలును పరిశీలించిన సబ్ కలెక్టర్



**జి.కొండూరు: జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే ని విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు, సర్వే సిబ్బంది, అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.సర్వే పురోగతి, ప్రజల భాగస్వామ్యం మరియు డేటా నాణ్యతపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి. రామకృష్ణ నాయక్, తహసీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్తో పోరాడుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం

***మానవత్వం చాటుకున్న పి ఎస్ ఆర్ కళాశాల ఎన్ సి సి యూనిట్***

**విజయవాడ పశ్చిమజూలై 24 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లోని ఎన్ సీ సి యూనిట్ మానవతా విలువలు చాటుకున్నారు. ఒక అభినందనీయమైన సహాయ కార్యక్రమాన్ని చేపట్టింది.కళాశాల కార్యదర్శి డాక్టర్ సి.ఎ.చిట్ట అమర్ సుధీర్ ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రవణ కుమార్ మార్గదర్శకత్వం, ఎన్ సీ సీ ప్రోగ్రాం ఆఫీసర్ బి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్తో పోరాడుతున్న విద్యార్థి ఎస్. హేమంత్ వీరేంద్రకుఆర్థిక సహాయం అందించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలసి పరస్పర సహకారంతో సుమారు రూ. 20,000విలువైన విరాళాన్ని సేకరించి, బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సేవా భావం, మానవతా దృష్టికోణం పెంపొందించడంలో సహాయకరంగా నిలిచింది.సమాజంలో బాధితులకు తోడుగా ఉండాల్సిన బాధ్యతను విద్యార్థులు అవగాహన



చేసుకున్నారు. కాలేజ్ యాజమాన్యం ఈఅవకాశాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి, తమ కర్తవ్యంగా నిర్వర్తించడంతో కళాశాల పేరును మరింతగా వెలుగులోకితీసుకొచ్చిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్ సీ సీ యూనిట్ సభ్యులను, దాతలుగా ముందుకు వచ్చిన విద్యార్థులను, సిబ్బందిని కళాశాలయాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది. ఈ ప్రయత్నం విద్యార్థుల్లో మానవతా విలువలు, సమాజపట్ల ఉన్నబాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర వహించింది

# బుధవాడ గ్రామ అభివృద్ధికి అల్ట్రాటెక్ సిమెంట్ కృషి

***60 లక్షలతో సిమెంటు రోడ్,***

***5 లక్షలతో టైలరింగ్ మిషన్లు అందజేత***

**జగ్గయ్యపేట జులై 24 (వార్తప్రభ)**మండలంలోని బుధవాడ గ్రామ అభివృద్ధి కోసం అల్ట్రాటెక్ సిమెంట్ యూనిట్ తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా 60 లక్షలతో సిసి రోడ్లు, సోలార్ స్ట్రీట్ లైట్లు మరియు 5 లక్షల విలువైన టైలరింగ్ మిషన్లు అందజేసింది.ఈ అభివృద్ధి కార్యక్రమాలను జగయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , అల్ట్రాటెక్ సౌత్ సీఓఓ అనిల్ బజాజ్ , యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్ , జి. మోహన్ రావు , హెచ్.ఆర్. హెడ్ కలసి ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు తాతయ్య మాట్లాడుతూఅల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ తమ పరిసర గ్రామాల్లో అభివృద్ధి పనులకు కట్టుబడి ఉన్నది. బుధవాడ గ్రామానికి ఈసారి 65 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతో ప్రశంసనీయం. ఇదే



విధంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధిని కొనసాగించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ యూనిట్ సిబ్బంది, గ్రామ తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ సిమెంట్ వారి సౌజన్యంతో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 15.88 లక్షలతో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం ప్రారంభం



**జగ్గయ్యపేట జూలై 24 (వార్తప్రభ)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, జగ్గయ్యపేట నందు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ (సామాజిక బాధ్యత) పథకం ద్వారా 15,88,000 వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , అల్ట్రాటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ సౌత్ సీఓవో అనిల్ బజాజ్, యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్ ,మరియు జి. మోహన్ కుమార్ , యువ నాయకులు శ్రీరాం ధనంజయ చినబాబు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ్యులు తాతయ్య గురుకుల పాఠశాల సందర్శన సందర్భంగా పిల్లల అవసరాలను గుర్తించి అల్ట్రాటెక్ సంస్థను మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి కోరగా, వారు వెంటనే స్పందించి రూ.15.88 లక్షలు మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. వెంటనే స్పందించి హాల్ను నిర్మించి ప్రారంభించినందుకు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.అలాగే జగ్గయ్యపేట గురుకుల పాఠశాల రాష్ట్రంలో 5వ స్థానంలో ఉండడం గర్వకారణమని, జిల్లాలో మొదటి స్థానంలో ఉన్న ఈ పాఠశాలలో ప్రవేశం పొందేందుకు ప్రతిభ ఒక్కటే ప్రమాణం. ఇక్కడి విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరాలనీ, ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా తెలపగలరని వాటిని వెంటనే పరిష్కరిస్తాం అని విద్యార్థులకు సూచించారు.ఈ హాల్ ద్వారా పాఠశాల కార్యక్రమాలు, సమావేశాలు, శిక్షణలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పాఠశాల సిబ్బంది అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మరియు అల్ట్రాటెక్ యూనిట్ సిబ్బంది పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆ మహనీయుల స్ఫూర్తి అందరికీ ఆదర్శం- మల్లాది విష్ణు



**విజయవాడ, జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ:గోదావరి, కృష్ణా డెల్టాల రూపకర్త సర్ ఆర్థర్ కాటన్ రైతులపాలిట అపర భగీరథుడని, కవిత్వమే ఆయుధంగా మూఢాచారాలపై తిరగబడిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని మాజీ శాసనసభ్యులు, ఏపీ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ సెంట్రల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మల్లాది విష్ణు ఆ మహనీయులను కొనియాడారు. సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి నీ, గుర్రం జాషువా 130వ వర్ధంతినీ పురస్కరించుకొని గురువారం ఆంధ్రప్రభ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కార్యాలయంలో ఆ మహనీయుల చిత్రపటాలకు విష్ణు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల ఖ్యాతిని ఆయన కొనియాడారు.నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సంఘ సంస్కరణే లక్ష్యంగా ఆ మహనీయుడు సృష్టించిన సాహిత్యం ఎప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోదుంటే అతిశయోక్తి కాదన్నారు.తెలుగు సాహితీ లోకంలో ఆయన దిగ్గజ వ్యక్తిగా నిలిచిపోతారన్నారు. తన అపారమైన జ్ఞానంతో మరియు కుల ఆధారిత వివక్ష కారణంగా అతను ఎదుర్కొన్న పోరాటం ద్వారా, జాషువా తన కవిత్వాన్ని విశ్వవ్యాప్త విధానంతో రాసుకొచ్చారన్నారు.సర్ ఆర్థర్ కాటన్ గురించి ఆయన మాట్లాడుతూ.....1852లో కాటన్ ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో అపర భగీరదుడుగా మిక్కిలి ఘనకీర్తిని సంపాదించుకున్నారని, దేశ చరిత్రలో తొలిసారిగా కృష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువల ద్వారా ఆయకట్టు, డ్రైనేజి పద్ధతిలో నిర్మించి మార్గదర్శకులైనారని అన్నారు. 1840 లోనే కృష్ణానదిపై ఆనకట్ట ప్రతిపాదనలను బ్రిటీష్ ప్రభుత్వానికి పంపించి సిఫారసు చేయటమే కాకుండా ధవళేశ్వరం బ్యారేజ్ పూర్తయిన తరువాత కృష్ణానదిపై ఆనకట్టను నిర్మించారన్నారు. అందుకే గోదావరి కృష్ణా డెల్టా ప్రాంత ప్రజలు దేవాలయాలకు వెళ్ళినపుడు మొదటిగా అన్నం పెట్టినవాడే దేవుడిగా భావించి కాటన్ మహాశయుని స్మరించుకోవటం జరుగుతుం దన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. రైతులకు అన్ని విధాల భరోసా కల్పించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆరు కొనియాడారు.రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ ప్రభుత్వమేనన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, యర్లగొర్ల శ్రీరాములు, ఈసరపు రాజ రమేష్, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట అధ్యక్ష్యులు రవి చంద్ర, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరం త్రివేణి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ రాణి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఆచారి, జిల్లా కార్యదర్శి రమణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సెంట్రల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యాం, కల్చురల్ విభాగం అధ్యక్ష్యులు పేరూరి ప్రేమ, సెంట్రల్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు తోపుల వరలక్ష్మి, పంచాయతి విభాగం అధ్యక్ష్యులు బందరు ఆంజనేయులు, సోషల్ మీడియా అధ్యక్ష్యులు మీసాల సత్యనారాయణ, కాళ్ళ ఆది నారాయణ, కృష్ణ యాదవ్, మన్యం జగదేశ్ పలు విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత బొమ్ము రాంబాబును పరామర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్..



**విజయవాడ పశ్చిమ జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి భర్త బొమ్ము రాంబాబును పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించారు.. ఆయన ఆరోగ్య పరిస్థితిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. బొమ్ము రాంబాబు త్వరితగతిన కోలుకోవాలని ప్రత్తిపాటి శ్రీధర్ ఆకాంక్షించారు.. ఆయన వెంట జనసేన 43 వ డివిజన్ అధ్యక్షులు బొల్లేపల్లి కోటేశ్వరరావు ఉన్నారు..

# పోలీసుల అప్రమత్తంతో హరిహర వీరమల్లు ప్రీమియం షో సక్సెస్.




**మచిలీపట్నం జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీసులకు అభిమానులకు మధ్య ఘర్షణ జరిగిందని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్త పూర్తి అవాస్తవం – రేవతి థియేటర్ యాజమాన్యం. బుధవారం సాయంత్రం హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ సందర్భంగా ప్రీమియర్ షోకు రేవతి థియేటర్ కు అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున రావడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులకు, అభిమానుల మధ్య ఘర్షణ జరిగిందని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచురితమవుతున్న వార్త పూర్తి అవాస్తవం. సినిమా చూడాలనే ఉత్సాహంతో ఒకేసారి అభిమానులు అందరూ థియేటర్లోనికి చొచ్చుకు రావడంతో థియేటర్ అద్దం స్వల్పంగా దెబ్బతింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీసు వారు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని పూర్తి అదుపులోనికి తీసుకువచ్చి అభిమానులందరినీ ఒక క్రమ పద్ధతిలో థియేటర్లోనికి పంపి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సినిమా ప్రదర్శించడానికి పూర్తి సహకారం అందించారు. ఏ చిన్న గొడవలకు ,అల్లర్లకు తావు లేకుండా సినిమా ప్రదర్శించబడడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ వారు తక్షణమే స్పందించి ప్రశాంత వాతావరణంలో సినిమా ప్రదర్శించబడేలా చర్యలు తీసుకున్నారు. అభిమానులందరినీ సామరస్యంగా థియేటర్ లోనికి వెళ్లి సినిమా చూడడానికి పోలీసు వారు పూర్తి సహకారం అందించారు. ఎలాంటి ఘర్షణ జరగకుండా ప్రశాంతంగా సినిమా ప్రదర్శించబడడానికి సహకారం అందించిన పోలీసు వారికి థియేటర్ యాజమాన్యం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జంతు ప్రేమికుడు బీజేపీలో చేరిక



**ఇబ్రహీంపట్నం, జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** జంతు ప్రేమికుడు, రత్న జంతు సంరక్షణ సేవా సంస్థ చైర్మన్ పసుమర్తి వెంకట సుబ్రహ్మణ్యం గురువారం బీజేపీలో చేరారు. విజయవాడలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణ మోహన్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ తుమ్మల శ్రీ కుమార్, బీజేపీ మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, రాము, నక్కా రమేష్, కృష్ణంరాజు, తిరుపతి నాయుడు, వెంకట్రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గానికి 9.80 లక్షల విలువైన 7 కిసాన్ డ్రోన్ల పంపిణీ

**జగ్గయ్యపేట, జూలై 24 (వార్తప్రభ)**కిసాన్ డ్రోన్ పథకం క్రింద రూ.9,80,000 విలువగల ఏడుగురు రైతులకు డ్రోన్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్రోన్ సాంకేతికత వలన రైతులు పురుగుమందులు, ఎరువులు సమర్థవంతంగా పంటలపై ప్రయోగించగలుగుతారు. ఇది శ్రమను తగ్గించడమే కాక, సమయాన్ని ఆదా చేస్తుంది. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతుల్ని సంఘాలుగా ఏర్పరిచి వారికి 80 శాతం రాయితీతో పాటు ఉచిత శిక్షణ కూడా అందించబడుతుంది" అని పేర్కొన్నారు.అలాగే,డ్రోన్ల వాడకంతో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది. ఖర్చులు తగ్గుతాయి. రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు కట్టా నరసింహారావు , ఏడి భవాని , ఇతర టీడీపీ నాయకులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధికి అయ్యంకి సేవలు మరువలేనివి..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, గుడివాడ మండలం చౌటపల్లి శాఖా గ్రంథాలయం నందు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు గ్రంధాలయ పితామహ, పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముందుగా మహనీయుని చిత్రప టానికి పూలమాల వేసి విద్యార్థులతో కలిసి గ్రంధాలయ నిర్వాహకుడు రత్నచంద్ర నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపి గ్రంథాలయాల ప్రాధాన్యతను,, పుస్తకాల విలువలను, మానవాళికి చాటి చెప్పిన మహనీయులు అయ్యంకి వారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులు, సిబ్బంది నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ..




**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల నందు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న డివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఫార్మాస్యూటికల్ సంస్థ తన ఉత్పత్తి విభాగం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఈ నియామక ప్రక్రియ 2021 నుండి 2024 వరకు పాస్ అవుట్ అయినవారు మరియు 2025లో చదువుతున్న అభ్యర్థులకు ఉత్తమ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చేపట్టబడింది అని ప్రిన్సిపల్ రవీంద్ర బాబు తెలియచేశారు. జాబ్ టైటిల్స్ మరియు అర్హతలు : 1. ట్రైనీ హెల్పర్ పోస్టుకు అర్హత: ఎస్–ఎస్సి/ ఇంటర్ / ఐటిఐ (ఫిట్టర్, ఎలక్ట్రికల్, డీజిల్ మెకానిక్) స్టైపెండ్ : 15,000/– నెలకు 2. ట్రైనీ సూపర్వైజర్ / గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టుకు బి.ఎస్సీ. (కెమిస్ట్రీ) –రు.18,000/– నెలకు బి.పార్మసీ / బి.టెక్ (కెమికల్, మెకానికల్, ఇన్స్ట్రుమెంటేషన్, ఈఐఈ, ఈఈఈ) –రు.20,000/– ఎం.ఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ / ఎనలిటికల్ కెమిస్ట్రీ / మైక్రో బయాలజీ) –రు.22,000/– ఎం.పార్మసీ (ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ / క్యూఏ /ఆర్ఏ) –రు.24,000/– వయస్సు పరిమితి : 21 నుండి 25 సంవత్సరాల వరకు.. ఈ అవకాశాన్ని అందరూ విద్యార్థులు ఉపయోగించుకోవాలనీ చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టరు నాయుడు లు ఈ సందర్భంగా కోరారు. మరియు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆలియ బేగం, టిపిఓ బి రాము, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# "జల ప్రదాత" సర్ ఆర్థర్ కాటన్‌కు నివాళి..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** బ్రిటిష్ దొర సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహం చూస్తే కాళ్లకున్న చెప్పులు తీసి ప్రజలు దండం పెట్టుకుంటారనీ ఆయనపై ఉన్న మమకారంతో ఇప్పటికీ ఆ ప్రాంతవాసులు ఆయన్ని అపరద భగీరథుడు అని పిలుస్తారు. వృధాగా సముద్రం పాలైపోతున్న గోదావరి జలాలను లక్షలాది ఎకరాల పంట పొలాలకు మళ్ళించిన అపర భగీరథుడు మాత్రం నిర్భయంగా "సర్ ఆర్థర్ కాటన్" అని ఎటువంటి టెక్నాలజీ లేని నాటి బ్రిటిష్ కాలములో రైతుల పడుతున్న కష్టాలను చూసి చలించి పోయిన ఈ బ్రిటిష్ సర్ ఆర్థర్ కాటన్ దొర ఒక గుర్రంపై అటవి ప్రాంతములో పర్యటించి ఒక బ్రిడ్జి నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు అదే ధవలేశ్వరం కాటన్ బ్రిడ్జ్ అని కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు తెలిపారు. ధవళేశ్వరం కాటన్ బ్రిడ్జి ఈ రోజు వేల ఎకరాలకు రైతులకు సాగు నీరు అందుతుందంటే ఈ దొర పుణ్యమే అనడంలో ఏమాత్రం సందేహం లేదని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. అతివృష్టి, అనావృష్టితో అతలా కుతలమవుతున్న గోదావరి ప్రాంతాన్ని ధాన్యాగారంగా మలచి వందలాది గ్రామాలకు త్రాగునీరు అందించి గోదావరి వాసుల మదిలో అజరామరంగా నిలిచిపోయారని వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఇన్ కమ్ టాక్స్ డిపార్టుమెంటు ఆర్.ఎస్.ఆర్. మూర్తి, వి. సందీప్, చార్టెడ్ అకౌంటెంట్ ఎం.ఆర్. ప్రసాద్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల ట్రెజరర్ పర్వతనేని కృష్ణ ప్రసాద్, సర్ ఆర్థర్ కాటన్ దొర కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివద్ధికి సహకరించండి..



**గుడ్లవల్లేరు,జూలై 24 (వార్తాప్రభ) :** మండలంలోని ఉలవలపూడి గ్రామాభివద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావును ఆ గ్రామ సర్పంచి పామర్తి కన్య భాస్కరరావు కలిసి విన్నవించారు. గురువారం మచిలీపట్నంలో వారిని కలిసినట్లు సర్పంచి భాస్కరరావు తెలిపారు. పామర్తి రామయ్య, పామర్తి అశోక్ కుమార్, నారగాని వెంకట గంగాధరరావు కలిసిన వారిలో ఉన్నారు.

# 27వ తేదీన శ్రీ గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు - ఈ.ఓ. కె.వి. గోపాలరావు

● 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. వైభవోపేతముగా శ్రీ గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన జగన్నాధపురం లోని శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27వ తేదీ సోమవారం శ్రీ గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో కందుల గోపాలరావు తెలియచేశారు. వేడుకల నిర్వహణపై దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ చలసాని ఇందిరా రమణరావు, భక్తులు మరియు ధార్మిక సంస్థల సభ్యులతో దేవస్థాన ప్రాంగణంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఈవో గోపాలరావు మీడియాతో మాట్లాడారు. వేడుకల్లో భాగంగా అమ్మవారికి శ్రావణ పట్టి (సారెను) సమర్పిస్తామని తెలియజేశారు. వేడుకల్లో భాగస్వామ్యులు అవ్వాలనుకునే భక్తులు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారు, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఈవో గోపాలరావు సూచించారు. మాజీ చైర్మన్ చలసాని ఇందిరా రమణారావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఎంతో వైభవంగా శ్రీ గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27వ తేదీ ఉదయం 8 గంటలకు రైల్వే స్టేషన్ రోడ్డులోని తన స్వగృహం నుండి మేళ తాళాలు, కోలాట నృత్యాల మధ్య శ్రీవేల్లి పుత్తూరు నుండి వచ్చిన తిరుమంజన పూజా సామగ్రి మరియు శ్రావణ పట్టి (సారే) ఊరేగింపు జరుగుతుందని, ఆసక్తి ఉన్న భక్తులు పాల్గొనవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వేద పండితులు వేదాంతం అప్పలాచారీ, భక్తులు లింగం శివప్రసాద్ చిట్టిబాబు, కోలాట భజన సమాజం ఆర్గనైజర్లు జేవీవీ కుమారి, సంకుల దుర్గామాత, చిన్ని ,పంతంగి హేమా, బోడబల్ల హరిబాబు, దారా నాగేశ్వరావు, పలు ధార్మిక సంస్థల సభ్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రెండు ఎక్సైజ్ స్టేషన్లలో సిబ్బంది సమూల మార్పు

-ఆదేశాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ కమీషనర్ నిశాంత్ కుమార్



**అమరావతి, జూలై 24 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన రెండు ఎక్సైజ్ స్టేషన్లలోని సిబ్బందిని సమూలంగా మార్చుతూ ఎక్సైజ్ శాఖ కమీషనర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రెండు ముఖ్య ఎక్సైజ్ స్టేషన్లలో సిబ్బంది పనితీరుపై పలు మార్లు ఉన్నతాధికారులు హెచ్చరించినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు లేకపోవటంతో గురువారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. నవోదయం 2.0 కార్యాచరణను మరింత బలోపేతం చేయటం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమీషనర్ స్పష్టం చేసారు. రాజమహేంద్రవరం నార్త్ , సౌత్ స్టేషన్లలో గత సమీక్షలలో వారి పనితీరు సక్రమంగా లేకపోవడం, రెండు అవకాశాలు ఇచ్చినప్పటికీ అవసరమైన మార్పు చూపకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఇచ్చిన సూచనలు, ఫాలో అప్ సమీక్షల తరువాత కూడా అధికారుల సూచనల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ రెండు స్టేషన్లలో ఉన్న మొత్తం సిబ్బందిని ఇతర యూనిట్లకు బదిలీ చేసి, పూర్తిగా కొత్త సిబ్బందిని నియమించారు. ఈ మార్పులు మెరుగైన ఫలితాల సాధన దిశగా తీసుకున్న చర్యలుగా అధికారులు తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది కి పనితీరు ఆధారంగా చర్యలు తప్పవన్న సంకేతాన్ని ఈ నిర్ణయం స్పష్ట పరుస్తుండగా, అవసరమైతే మిగిలిన చోట్ల కూడా ఇలాంటి చర్యలు తీసుకోవడానికి శాఖ సిద్ధంగా ఉందన్న సంకేతాలు ఇచ్చినట్లయ్యింది.

# పోలీసుల అప్రమత్తంతో...... హరిహర వీరమల్లు ప్రీమియం షో సక్సెస్.




**మచిలీపట్నం,జూలై 24 (వార్తాప్రభ) :** పోలీసులకు అభిమానులకు మధ్య ఘర్షణ జరిగిందని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్త పూర్తి అవాస్తవం – రేవతి థియేటర్ యాజమాన్యం. బుధవారం సాయంత్రం హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ సందర్భంగా ప్రీమియర్ షోకు రేవతి థియేటర్ కు అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున రావడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులకు, అభిమానుల మధ్య ఘర్షణ జరిగిందని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచురితమవుతున్న వార్త పూర్తి అవాస్తవం. సినిమా చూడాలనే ఉత్సాహంతో ఒకేసారి అభిమానులు అందరూ థియేటర్లోనికి చొచ్చుకు రావడంతో థియేటర్ అద్దం స్వల్పం గా దెబ్బతింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీసు వారు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని పూర్తి అదుపులోనికి తీసుకువచ్చి అభిమానులందరినీ ఒక క్రమ పద్ధతిలో థియేటర్లోనికి పంపి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సినిమా ప్రదర్శించడానికి పూర్తి సహకారం అందించారు. ఏ చిన్న గొడవలకు ,అల్లర్లకు తావు లేకుండా సినిమా ప్రదర్శించబడడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ వారు తక్షణమే స్పందించి ప్రశాంత వాతావరణంలో సినిమా ప్రదర్శించబడేలా చర్యలు తీసుకున్నారు. అభిమానులందరినీ సామరస్యంగా థియేటర్ లోనికి వెళ్లి సినిమా చూడడానికి పోలీసు వారు పూర్తి సహకారం అందించారు. ఎలాంటి ఘర్షణ జరగకుండా ప్రశాంతంగా సినిమా ప్రదర్శించబడడానికి సహకారం అందించిన పోలీసు వారికి థియేటర్ యాజమాన్యం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా స్వరరాగసుధ సిల్వర్ జూబ్లీ వేడుకలు




**కాకినాడ,జూలై 24 (వార్తాప్రభ) :** కాకినాడ సూర్య కళా మందిరంలో ప్రసిద్ధ సంగీత, సాహిత్య శిక్షణ సంస్థ స్వర రాగ సుధ సంగీత విద్యాలయం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, సంగీత సేవానిరత విష్ణు భట్ల శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ తనకు 35ఏళ్ల ప్రాయంలో ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లి ఓ గురువుని కలుసుకోగా ఆయన తక్షణం నన్ను కాకినాడ వెళ్లిపోవాలని సలహా ఇచ్చారన్నారు. అపుడే తాను కాకినాడ రావడం జరిగిందని తదనంతరం సంగీత నిష్ణాతులైన పెద్దాడ సూర్యకుమారి,ఆకొండి శ్రీనివాసరావు, మునుగంటి శ్రీరామ్మూర్తి వంటి పెద్దలను కలవడం జరిగిందన్నారు. సభాముఖంగా తన అభివృద్ధి కారకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరి పిల్లలను విధ్వంసులను చేస్తానని తల్లిదండ్రులకు తాను హామీ ఇవ్వనని, పిల్లలకు పరీక్షలని చెప్పి తిండి పెట్టడం మానరని, అలాగే సంగీత సాధన సమయంలో అప్యాయత రూపంలో పిల్లలకు పంచాలని హితవు పలికారు. సంగీతంలో తమ పిల్లలు ఎందుకు రాణించరని ప్రశ్నించుకోవాలని, సంగీతాన్ని మనం బతికించనక్కర్లేదని, సంగీతం నేర్చుకోవడం ద్వారా పిల్లల్లో సంస్కారం ఏర్పడుతుందన్నారు. విష్ణుభట్ల శిష్యబృందానికి ఎక్కడ గ్రూపుల్లేవని, కాకినాడ అయినా, అమెరికా అయినా, కేరళ అయినా, బెంగళూరు అయినా అంతా నా సొంత శిష్యులేనన్నారు.సాధన చేస్తేనే మనం సంగీతంలో సఫలీకృతమవు తామని పేర్కొన్నారు. మనమంతా ఒక కుటుంబమని, తనకు చేసిన సత్కారం ప్రతీ ఒక్కరూ చేసినట్టుగా భావిస్తానన్నారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి దంపతులను స్వర్ణ కంకణం,గండ పెండేరం, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా శిష్య బృందం ఆధ్వ ర్యంలో సంగీత ప్రదర్శన జరిగింది. అనంతరం వారికి ప్రముఖుల చేతు ల మీదుగా సర్టిఫికెట్లు, మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్య కుమారి,ఆకొండి శివప్రసాద్, వై.రమా ప్రభ,ముంజులూరి విశ్వేశ్వరరావు, వక్కలంక రామకృష్ణ, బాల భవన్ పరిపాలనాధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

# కానూరులో సుపరిపాలనాలో తొలి అడుగు



**మచిలీపట్నం,జూలై 24 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలోని 3, 4 బూత్ లల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, రోడ్లు వేయించడం పైన నూటికి నూరు శాతం ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణా, బోట్ల సాయి, మోకా రాజు,వీర చిన్నా, కొక్కిలిగడ్డ గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు: నారా లోకేశ

**విజయవాడ,జూలై 24 (వార్తాప్రభ) :** దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యాయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యాయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లా డుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యాయ లరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

# సింగలూరుకు స్వచ్ఛమైన తాగునీరేది?....





**గుడ్లవల్లేరు,జూలై 24 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం చంద్రాల శివారు సింగలూరు గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆ గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఎట్టకేలకు రెండు రోజుల క్రితమే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వరకు ఈ సమస్యను గ్రామస్తులు తీసుకెళ్లారు. తమ గ్రామంలోని గ్రామ పంచాయితి మంచినీటి చెరువుకు రక్షణ లేక పశు వులు దిగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు చెరువుకు సర్వే చేయించినా...ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే గతంలో దశాబ్దాల తరబడి ఒక రైతుకు సంబంధించిన చేలోని బోదె నుంచి కాకుండా కొత్తగా తాగునీటిని చెరువుకు వేరే బోదె నుంచి పంచాయితి వారు అందిస్తున్నారని చెబుతున్నారు. ఈ బోదెలో పొలాల నుంచి వచ్చే మురుగు నీరంతా కలుస్తుండటంతో మంచినీరు కలుషితమైన చెరువులోకి చేరుతుందని ఆరోపిస్తున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుని తమ గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని అధికారులను కోరుతున్నారు.

# నేటి నుండి శ్రావణ మాస మహోత్సవములు..




**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఈనెల 25వ తేది నుండి ది.23.08.2025 వరకు శ్రావణ మాస మహోత్సవములు నిర్వహించబడుచున్నట్లు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం శ్రీ అమ్మవార్లకు దేవస్థానం ముఖ్య అర్చకులు శివ సంతోష్ శర్మ, అసాదు టి. వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం గం॥ 6.00 ల నుండి గం॥ 7.30 ని.ల వరకు సహస్రనామ కుంకుమార్చనలు మరియు ప్రతి శుక్రవారం ఉదయం పంచామృత అభిషేకములు మరియు సహస్రనామ కుంకుమార్చనలు సాయంత్రం పంచహారతులు నిర్వహించబడును. ది.15.08.2025 శుక్రవారం నాడు ఉదయం గం॥ 9.00 లకు మహిళలచే సాముహిక వరలక్ష్మి వ్రతములు అనతరం వ్రతము చేసుకొన్నా మహిళలకు అన్నప్రసాద వితరణ జరుగునని అని ఈ.ఓ. కొండల రావు పేర్కొన్నారు.

# ఏ ఒక్క ఇంటికి స్మార్ట్ మీటరు బిగించటానికి అంగీకరించం..

● గుడివాడ నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులు శ్రీనివాసరావు..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని జగనన్న కాలనీ లోని 6500 ఇళ్లలో ఏ ఒక్క ఇంటికీ కూడా స్మార్ట్ మీటరు బిగించటా నికి అంగీకరించం.. అంటూ జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో జగనన్న కాలనీ మెయిన్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజక వర్గ సమన్వయ కమిటీ నాయకులు బి.వి.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ జగనన్న కాలనీ ప్రజలు వ్యతిరేకిస్తున్నా ఆధాని మనుషులు దౌర్జన్యంగా మనుషులు లేని ఇళ్లకు బిగించటానికి ప్రయత్నించారని, దీనిని తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. 50 కోట్లతో ప్రత్యేక గ్రాంటు విడుదల చేసి సిమెంట్ రోడ్లు డ్రైన్ లు, మంచినీటి పంపులు, వీధిలైట్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు బి.నాగేశ్వర రావు, ఏ. సాంబశివరావు, జి.నాగవణి, జి.నాగలక్ష్మి, డి.అలివేలు మంగ, టి.వెంకటేశ్వరరావు రంగారావు చిన్నా కె.వెంకట దుర్గారావు, నాగేశ్వరరా జికె బాబు, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన తిరుమలశెట్టి కార్తిక్ కు 5,000 వేలు సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో హనుమాన్ నగర్ నివాసి తిరుమలశెట్టి బ్రహ్మేశ్వర రావు కుమారుడు కార్తీక్ కు ఇటీవల యాక్సిడెంట్ జరిగింది. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం గురువారం ఉదయం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, ట్రెజరర్ గంటా ఇందిరాదేవి, వేగిరెడ్డి సూర్యనారాయణ, మరిదు వెంకటస్వామి , వడ్డి రాజేశ్వరరావు, గంటా సత్యన్నారాయణ, బెజవాడ శ్రీరామ మూర్తి, కూరేళ్ళ సుబ్బాచారి ,చెక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక ను సర్వే చేయించి, సీసీ రహదారి నిర్మించండి

-తాసిల్దార్, ఎంపీడీవోకి వినతిపత్రాలు



**కోదూరు, జూలై 24 (వార్తాప్రభ) :** కోదూరు గ్రామపంచాయతీ పరిధిలోని 4, 5, 6, 7, వార్డులకు సంబంధించి ఉన్నటువంటి స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని ఆ వార్డులకు చెందిన ప్రజలు అధికారులకు వినతిపత్రం అందజేశారు.గురువారం నాడు కోదూరు ఇంచార్జి తహసీల్దారు జలగం సౌజన్య కిరణ్మయి కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు వార్డులకు సంబంధించి గ్రామస్తులకు దహన కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి వడ్డెర కాలనీలో దింటి మేరక రహదారి అనుకుని స్మశాన వాటిక ఉందని, ఈ స్మశాన వాటిక చాలావరకు ఆక్రమణకు గురైందని సర్వే చేయించవలసిందిగా తాసిల్దారును కోరినట్లు తెలిపారు.

